తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారాయణ
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
23 ఆగస్టు 2025
సంపుటి : 4
సంచిక : 3
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





# కాళేశ్వరం నివేదికపై స్టే ఇవ్వలేం

## హైకోర్టులో కేసీఆర్, హరీష్‌లకు చుక్కెదురు

- అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం
- హైకోర్టుకు వివరించిన ప్రభుత్వం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా

పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ



హైదరాబాద్,
మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు -మిగతా 2 లో



## 25న తెలంగాణ కేబినేట్ భేటీ

- బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ
- కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

హైదరాబాద్,
తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక -మిగతా 2 లో



## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

- దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

పాట్నా,
అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం -మిగతా 2 లో


# మండలానికో అంబులెన్స్

- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ
- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు
- ప్రజాభవన్ కార్యక్రమంలో డీప్యూటి సీఎం భట్టి



హైదరాబాద్,
సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు -మిగతా 2 లో

## పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం



- భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు
- వెంటనే అప్రమత్తం అయి పట్టుకున్న సిబ్బంది

న్యూఢిల్లీ,
పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు -మిగతా 2 లో



## వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

- బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం
- నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు

న్యూఢిల్లీ,
వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో -మిగతా 2 లో

## కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

- ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా
- అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు
- ప్రజలకు కూడా కేసీఆర్ పాలనంటే తెలిసింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్



హైదరాబాద్
మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస -మిగతా 2 లో



## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

- దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు
- బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ

హైదరాబాద్,
నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు- -మిగతా 2 లో

## యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

- కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు
- కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం
- మెదక్ ఏంపీ రఘునందన్ రావు వెల్లడి



సిద్దిపేట
ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో -మిగతా 2 లో

## త్వరలో భారత్‌లో ఓపెన్ ఏఐ తొలి ఆఫీస్..

- ఉద్యోగ నియామకాలు చేపట్టిన సంస్థ..!




న్యూఢిల్లీ,
చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఇందులో భాగంగానే ఇటీవలే 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు మంచి డిమాండ్ దృష్ట్యా భారత వినియోగదారులకు చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తెచ్చింది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో తన తొలి ఆఫీస్‌ను ఓపెన్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.ఈ ఏడాది చివరికల్లా -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కాళేశ్వరం నివేదికపై స్టే ఇవ్వలేం

(మొదటి తరువాయి)

సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

(మొదటి తరువాయి)

భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

(మొదటి తరువాయి)



పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది’ అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు-కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు.

# వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

(మొదటి తరువాయి)

మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు-చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది.

ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు- చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు-వంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది. దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించ డానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

# త్వరలో భారత్‌లో ఓపెన్ ఏఐ తొలి ఆఫీస్..

(మొదటి తరువాయి)

దేశరాజధాని న్యూ ఢిల్లీ లో కార్యాలయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చాట్ జీపీటీ వినియోగం గణనీయంగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టినట్లు తెలిపాయి. ఈ మేరకు కంపెనీ వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. మరోవైపు భారత్‌లో ఏఐకి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మాన్ అన్నారు. భారత్‌లో తొలి ఆఫీస్‌ను ప్రారంభించి స్థానిక టీమ్‌ను ఏర్పాటు చేయడం, ఆ మిషన్‌కు కట్టుబడి భారత్‌లో కృత్రిమ మేధను మరింత అందుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు ఇది తొలి మొట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

(మొదటి తరువాయి)

విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మండలానికో అంబులెన్స్

(మొదటి తరువాయి)

ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేస్తున్నట్లు- చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

(మొదటి తరువాయి)

కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

# యూరియా కొరత పేరిట చెప్పల రాజకీయం

(మొదటి తరువాయి)

తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463


# కోటగుళ్లలో గోమాతలకు పూజలు





**శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్లు**
**అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన సిపి, సాయి చైతన్య, కీర్తి దంపతులు**
**భారీగా తరలివచ్చిన భక్తజనం**


**గణపురం ఆగస్టు 22, తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లోశ్రావణమాసం చివరి శుక్రవారం కోట గుళ్ళు గోశాల గోమాతలకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.



ప్రతి శ్రావణమాస చివరి శుక్రవారం గణపేశ్వరునికి భవానీ మాతకు నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. వారు అందజేసిన పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం అమావాస్య పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగాయి అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. స్వామివారికి భవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నా స్పందించడం లేదు

**-అధికారులు మొక్కుబడిగా తనిఖీ చేస్తున్నారు**
**-తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్చార్జ్ రవి పటేల్**
**-అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు పరామర్శ**





**భూపాలపల్లి ఆగస్టు 22 తరంగాలు:** ఆశ్రమ పాఠశాలల పరిస్థితి పై జిల్లా అధికారులు స్పందించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్చార్జ్ రవి పటేల్ అన్నారు. శుక్రవారం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు అస్వస్థతకు గురికాగా భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో రవి పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ రెసిడెన్షియల్ పిల్లలు కలుషిత నీరు తాగి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రిలో చేరడం జరిగిందని ఆయన అన్నారు ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుని అస్వస్థకు గురైన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అధికారులు మొక్కుబడిగా వసతి గృహాలను తనిఖీ చేయకుండా ఎప్పటికప్పుడు సందర్శించి సమస్యలు లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రైతులు వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి ఐలయ్య**

**గణపురం ఆగస్టు 22 తరంగాలు** వ్యవసాయయాంత్రీకరణ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్నకారు, సన్నకారు రైతులకు సబ్సిడీ పై రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు అందజేస్తుందని, మండలాల పరిధిలోని ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న రైతులకే ఈ రాయితీ పరికరాలు అందజేస్తున్నామని, సెప్టెంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం ట్రాక్టర్ పరికరాల కొసం ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పేపర్స్ లను జిరాక్స్ ను మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలకు అందజేయాలన్నారురాయితీపై బ్యాటరీ స్ప్రేయర్లు 62, పవర్ స్ప్రేయర్లు 20, రోటోవేటర్స్ 4, కల్టివేటర్లు 5, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1, బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్ 1, స్ట్రాబెలర్ 1, అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐలయ్య విజ్ఞప్తి చేశారు.

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్ట్.22, తరంగాలు:** శుక్రవారం మహబూబాబాద్ మండలం రెడ్యాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల తరగతి గదులను, చుట్టూ పరిసరాలను, టాయిలెట్స్ పరిశీలించి వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల యొక్క గదులను, వంటగదిని, డైనింగ్ హాలును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదిలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషిచేయాలని సూచించారు .విద్యార్థులు విద్యనుఅభ్యసించడంలోమెలుకువలునేర్చుకోవాలనిఅన్నారు. టీచర్స్ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కడియం శ్రీహరి







**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 22,(తరంగాలు):** మండలంలోని తీగారం గ్రామానికి చెందిన జిట్టబోయిన మల్లయ్య ఇటీవల మరణించగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం తమ్మడపల్లి (జీ) గ్రామానికి చెందిన స్టేషన్ ఘనపూర్ ఎన్టీవీ రిపోర్టర్ కొత్త రంజిత్ తండ్రి కొత్త వెంకటేశ్వర్లు తీవ్ర అనారోగ్యంతో అస్పత్రిలో చికిత్స చేయించుకోవడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సూచించిన విధంగా మందులు వేసుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వేల్పుల సోమ నర్సమ్మ, గాజుల సంపత్, సోన్నాయిల ఎల్లయ్య, పందిబోయిన సోమయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# చిన్నారి రీతూ జన్మదిన వేడుకలకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు.22, తరంగాలు:** రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన అఖిల్– రమ్య దంపతుల కుమార్తె రీతూ జన్మదిన వేడుకలు శుక్రవారం వి ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి రీతూ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి చిన్నారిని ఆశీర్వదించారు కాంగ్రెస్ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో చిలువేరు కన్నకంటి కృష్ణారెడ్డి,నాగపూరి అశోక్ గౌడ్, ఎనుగ కుమార్, రాజయ్య,సామల నర్సయ్య,చెగూరి మల్లేష్, బిటకూరి మల్లేష్, అనిరెడ్డి యాకన్న,సోమ్లా నాయక్, జగన్, జంపన్న చిలువేరు సాయి గౌడ్,రవి తదితరులు రీతూ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

# శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక





**గణపురం ఆగస్టు 22 తరంగాలు :** గణపురం శాలివాహన (కుమ్మరి) సంఘం మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిడిశెట్టి దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా కునారపు రఘు, ఉపాధ్యక్షుడిగా తరిగొప్పుల తిరుపతి, కోశాధి కారిగా ఆశాడపు దశరథం, సహాయ కార్యదర్శిగా ఎర్రారపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పెద్దపల్లి తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా ఆశాడపు రాజవీరు, గౌరవ సలహాదారులుగా ఆశాడపు నటరాజ్ లను ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ పనులు జాతర ప్రారంభం



**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,ఆగస్టు. 22, తరంగాలు:** శుక్రవారం కల్వల గ్రామములో స్పెషల్ ఆఫీసర్ నరేందర్ సార్ ఆధ్వర్యం లో జల్లే యాదగిరి ఇంటి వద్ద ఇంకుడు గుంత కు ముగ్గు పోయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ మాడల ఉమ, గ్రామ పంచాయతీ సిబ్బంది కందిపాటి నాగరాజు మరియు కందిపాటి శ్యామ్ కుమార్ , దాసరి వీరస్వామి, ఆరేపు అనూఫ్, జల్లే హరీష్,లేదల్ల సారయ్య , కందిపాటి వీరయ్య , సురుగు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ఉల్లాస్




**జఫర్గడ్ ప్రతినిధి ఆగస్టు 22 (తరంగాలు ):** సంపూర్ణ అక్షరాస్యతకు, నిత్య జీవిత సమస్యలన సులభంగా పరిష్కరించటానికి, ఆర్థిక స్వావలం బన సాధించడానికి జిల్లాక్' కార్యక్రమం ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక రోజు ముడులుసోర్సపర్సన్స్ శిక్షణ కార్య క్రమంలో ఏపీఎం. కుమారస్వామి అధ్యక్ష తన గంగింది. కేంద్ర ప్రభుత్వం నీవభారత సాక్షధర్ కార్యక్రమంలో భాగంగా ఈ పోం హపురిద్దు కుందన్నారు శిక్షణలో నేర్చుకున్నా అంశాలను గ్రామ స్థాయిలో ఉల్లి చదవురాని వారికి నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సి హెడ్ మాస్టర్ పద్మ, మండల కుమారస్వామి, వివిధ పాఠశాలల మండలంలోని ప్రధానోపాద్యాయులు, రిసోర్సపర్సన్లు మహిందర్, నాగరాజం వెంకటేశ్వర్లు, ఆశక్త మండు అధ్యక్షురాలు రాగి, మండంలోని గ్రామా. వి ఓ ఏ పాల్గోన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

## మహబూబాబాద్ లో యూరియా కొరత లేకుండా చర్యలు..

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తో ఎమ్మెల్యే భేటి..**
**తెలంగాణ రైతుల పై బీజేపీ ప్రభుత్వం కుట్ర ..**
**ఎమ్మెల్యే మురళీ నాయక్..**



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 22,తరంగాలు:** మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రతి రైతుకు యూరియా అందించేందుకు ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. త్వరలో యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కోరారు.దీనికి ఆయన స్పందిస్తూ ఎమ్మెల్యే కోరిక మేరకు యూరియా కొరత లేకుండా చూస్తామని అందరికి సరిపడా యూరియా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.రైతులు అధైర్య పడ్డద్దని ,రాజకీయాల ఉచ్చులో మాయ లో పడొద్దని సూచించారు.

## బుద్ధవిహార్ నిర్మాణం కోసం మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందచేసిన బొమ్మల అంబేద్కర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 22,(తరంగాలు).** వరంగల్ జిల్లాలో బుద్ధవిహార్ నిర్మాణం కొరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు కి వినతి పత్రం అందించిన బి ఎస్ ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల్ల అంబేద్కర్.ఉపాసక బొమ్మల కట్టయ్య భారతీయ బౌద్ధ మహాసభను ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యాప్తికి ఎంతో కృషి చేసి బుద్ధ విహార్ నిర్మాణం కొరకు ఎంతగానో కృషి చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంతోమంది బౌద్ధులు ఉన్నారు.రోజు రోజుకి బౌద్ధం వ్యాప్తమవుతున్నందున బౌద్ధమే మానవాళికి శరణ్యం బౌద్ధం కోసం అనుక్షణం పరితపిస్తున్న బౌద్ధులు బుద్ధ వందనం కోసం బుద్ధవిహార్ నిర్మాణం కోసం సహకరించాలని దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు విన్న విస్తూ వారి సమక్షంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఐఏఎస్ కి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ గుండు సుధారాణి లకు బుద్ధ విహార్ నిర్మాణం కొరకు సహకరించాలని వినతిపత్రం అందించారు.ఆ కార్యచరణకు వాళ్లు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో బుద్ధ విహార్ నిర్మాణం కోసం సహకరిస్తామని తెలియజేశారు.వినతి పత్రం అందించిన భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ బొమ్మల అంబేద్కర్ తో బి ఎస్ ఐ నాయకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 'పనుల జాతర - 2025' ప్రారంభం



**కూసుమంచి, ఆగస్టు. 22,తరంగాలు:** ప్రభుత్వం నిర్వహింప తలపెట్టిన 'పనుల జాతర - 2025' కార్యక్రమం మండలంలో అట్టహాసంగా ప్రారంభమైంది. శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారాలు కందుల ఉమ కు పశువుల కొట్టం నిర్మాణానికి మంజూరైన రూ.85వేల యూనిట్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ముగ్గులు పోసి, శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దామోదర్, ఫీల్డ్ అసిస్టెంట్ చిలకబత్తిని రాము, మాజీ ఎంపిటిసి అలింగ గోవిందరెడ్డి, గ్రామస్తులు భీష్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం సమ్మిగౌడ్ చిలువేరు

**-ఆంజనేయు స్వామి ఆలయ స్లాబ్ నిర్మాణానికి విరాళంగా రూ. 20,000 విలువగల సామాగ్రి అందజేత..**
**-అడిగితే లేదనకుండా సహాయం చేసే సహృదయుడు చిలువేరు సమ్మి గౌడ్ ధరావత్ సోమని ఆలయ కమిటీ అధ్యక్షులు**

**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 22, తరంగాలు:** కేసముద్రం మండలం బిచ్చా నాయక్ తండా లో 2 ఫిబ్రవరి 2025 న శంకుస్థాపన చేసి నిర్మిస్తున్నటువంటి ఆంజనేయ స్వామి గుడికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ విరాళంగా రూ.20,000/- విలువగల ఆలయ స్లాబ్ సామాగ్రి ని ఆలయ కమిటీ కి అందజేశారు.ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ... ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుతూ మండలంలోని ఎన్నో గ్రామాలకు అడిగితే లేదనకుండా



సహృదయంతో ఎన్నో రకాలుగా విరాళాలు అందించి ఆయా గ్రామాల గ్రామదేవతల ఆశీస్సులు ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తిఅనిఅన్నారు. అదేవిధంగా ధరావత్ సోమని మాట్లాడుతూ... ఏమీ ఆశించకుండా నిస్వార్థమైన ప్రేమతో నిరుపేదలకు సహాయాన్ని అందించడమే కాకుండా ఎవరు అడిగినా సరే వెంటనే స్పందించి అడిగిన ప్రతివారికి ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయంగా విరాళాలు అందజేయడంలో ముందుండే వ్యక్తి సమ్మి గౌడ్ అని ఇలాంటి వ్యక్తికి ప్రజలు ప్రజాక్షేత్ర పాలనలో అవకాశం కల్పిస్తే ప్రతి గ్రామం అభివృద్ధి దిశలో



ఉంటుందని,వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తేజావత్ మోహన్,గుగులోత్ నరేష్,వాంకుడోత్ రవి నాయక్ బాధావత్ సంజయ్,ధరావత్ శ్రీనివాస్, ధరావత్ భాష,,ధరావత్ బాలు, ఇస్లావత్ వీరన్న, ,బానోత్ వీరన్న, ఇస్లావత్ వెంకన్న, ధరావత్ రాజేష్,తేజా బాలు,నాగార్జున, తేజావత్ అరవింద్, లకావత్ సోమ్లా,నాన బాలు రమేష్, వాగుడుత్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు తో ముచ్చటించిన మీడియా మిత్రులు

**పాలేరు ఆర్సీ ,22ఆగస్టు (తరంగాలు)** తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం పరిసర ప్రాంతంలో గల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు. వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో ఆయనతో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ తిరుమలాయపాలెం మీడియా విలేకరులు పలు విషయాలు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న కొన్ని అనుభవాలను క్షుణ్ణంగా వివరించారు. పలు రాజకీయ, ప్రజా సమస్యలు, అభివృద్ధి, ప్రభుత్వ పనితీరు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. తన రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, శాసనసభ ఎన్నికల సమయంలో జరిగిన పలు ఆసక్తికర విషయాలు ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా శాయశక్తుల కృషి చేశానని తెలిపారు. నాకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్థానిక జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మొదటి దఫాలోనే నాకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నామినేటెడ్ పదవి ఇచ్చి నన్ను గౌరవించారని .వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు



తెలియజేసుకుంటున్నానని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. నేను జీవితకాలం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడుతూ వచ్చే సెప్టెంబర్ లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. మీడియా మిత్రులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే బాధ్యతను ముమ్మరంగా చేపట్టాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుందని, పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే దృఢ సంకల్పంతో ఉన్నదని తెలియజేశారు. రైతుల కోసం పంట సబ్సిడీలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పెన్షన్లు పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు, గిడ్డంగుల విస్తరణం ఇలా అనేక ప్రజాసంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన వివరించారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నేను ఎప్పటికీ ప్రజల మధ్యనే ఉంటానని ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నా వంతు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన చివరిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు: పసలాది సత్యనారాయణ, పప్పుల శ్రీనివాసరావు , పోలేపొంగు నాగరాజు, ఉబ్బని సుందర్రావు, గుజ్జ రామకృష్ణ, గాదరి బాబు, మేకల నాగరాజు,కూరపాటి విజయ్, మేడవరపు రామబ్రహ్మం, గోవింద వెంకట్, కామల్ల వీరయ్య, ఏ నాగరాజు, గోవింద సురేష్, కూరపాటి ఉపేందర్, గాదరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల జాతర 2025






**పాలేరు ఆర్సీ 22 ఆగస్టు (తరంగాలు)** తిరుమలాయపాలెం మండలం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గత సంవత్సరంలో మండలంలో ఈ పథకం క్రింద మంజూరైన పనులు, వాటిలో పూర్తయిన పనులు, ఇంకను పూర్తి కావాల్సిన పనులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభలు ఏర్పాటు చేయనైనది. ముఖ్యంగా పూర్తి అయిన పనులను ప్రారంభించుకోవడం, కొత్త పనులకు భూమి పూజ చేసుకొని ప్రారంభించుకోవడం లాంటి కార్యక్రమాలు చేపట్టనైనది. ఈనాటి కార్యక్రమం లో జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బి శిరీష హాజరయ్యారు. దీనిలో భాగంగా వారి చేతుల మీదుగా తిరుమలాయపాలెంలో ఒక కోళ్ల ఫారం ను, అదేవిధంగా పిండిప్రోలు గ్రామంలో ఒక క్యాటల్ షెడ్ను మరియు కమ్యూనిటీ టాయిలెట్ బ్లాకు సంత ప్రదేశంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, పిఆర్ ఏఈ ప్రఫుల్ , ఏపీవో నరసింహారావు , ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రాము , సుజాత , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది. గ్రామసభ అనంతరం గ్రామంలో ముగ్గురు పర్సన్స్ ని అంటే మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నటువంటి వికలాంగులు ఒకరు, తర్వాత 100 రోజులు పని పూర్తి చేసిన వారు ఒకరు, అదేవిధంగా గ్రామ పంచాయతీలో . మల్టీ పర్పస్ వర్కరు ఒకరికి సన్మానం కూడా చేయడం జరిగింది. ఈ విధంగా అన్ని గ్రామ పంచాయతీ లలో కూడా ఇదే విధమైన కార్యక్రమాలు సంబంధించిన సెక్రటరీలు అందరు కూడా చేయడం జరిగింది.5ఎకరాలు లోపు ఉన్న ప్రతి రైతు ఉపాధి హామీ పథకం లో లబ్ది పొందడానికి, అనగా కోళ్ల ఫారాలు, క్యాటిల్ షెడ్ లాంటి వి వర్తిస్తాయని, ఆయిల్ పాం, మామిడి, డ్రాగన్ ఫ్రూట్, సపోటా లాంటి పంటలను సాగు చేసుకోవడానికి అర్హులు అని తెలియజేయనైనది.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# మాల్యాలలోనే హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే సంబంధిత అధికారులకు అదేశాలు ఇవ్వాలని భీష్మించి కూర్చున్న -ఎమ్మెల్యే డా"భూక్య మురళి నాయక్**

**-ఎమ్మెల్యే మొండి పట్టుదల చూసి నియోజక వర్గా ప్రజల హర్షం**



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 22,తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహబూబాబాద్ నియోజక వర్గ ప్రజల అభివృద్ధిని విద్యార్థుల భవితత్యం కోసం డాక్టర్ జన్నారెడ్డి రఘోత్తమ రెడ్డి గారు వందలాది ఎకరాల తన స్వంత భూమిని మల్యాల లో కృషి విజ్ఞాన కేంద్రానికి దాతగా ఇచ్చాడు.ఆయన చేసిన దాతృత్వమే నేటి వరకు వేలాది మంది రైతులకు బాసటగా నిలుస్తుంది. మల్యాలలో ఏర్పాటు చేయనున్న ఆర్టికల్చర్ యూనివర్సిటీనీ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారం తెలుసుకున్న మహబూబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మొండి పట్టుదలతో మల్యాల లోనే తక్షణమే యూనివర్సిటీ ఏర్పాటుకు ఆదేశాలు ఇవ్వాలని సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందు భీష్మించి కూర్చున్నడు జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధితఉన్నతాధికారులకు తక్షణే అదేశాలు జారీ చేయాలని మంత్రి తుమ్మలను కోరారు..దీనికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ మల్యాల లోనే కృషి విజ్ఞానిక కేంద్ర యూనివర్సిటీ ఏర్పాటు జరుగుతుందని రైతులు గ్రామస్థులు ఎవరుకూడా అపోహ చెందొద్దని హామీ ఇచ్చారు. ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులకు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.దీంతో ఎమ్మెల్యే మురళి నాయక్ పట్టుదల చూసి నియోజక వర్గ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# బీ ఆర్ ఎస్ తోనే రైతన్న అభివృద్ధి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**-కాంగ్రెస్ పార్టీ నుండి భారీ చేరికలు**



**నర్సంపేట ఆగస్టు 23 తరంగాలు:** బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు నియోజకవర్గం లోని దుగ్గొండి మండలం రేఖంపల్లె గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వీరికి పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రేఖం పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందిరమ్మ కమిటీ మెంబర్ సొసైటీ మాజీ డైరెక్టర్ ఇజ్జగిరి రాజయ్య ఇజ్జగిరి కుమారస్వామి ఇజ్జగిరి రంజిత్ గాదం సాంబయ్య పొన్నం రాజు పొన్నం రాంబాబు కుమారస్వామి కానుగుల బాబు బొమ్మరబోయిన సాంబయ్య ఇమ్మడి మల్లయ్య ఈసంపల్లి విల్సన్ అగస్టీన్ భాషబోయిన రాజు కొలమూరి బాబు తోకల రాజిరెడ్డి తో పాటు పలువురు ఉన్నారు ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదన్నారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల కు ఎరువుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని రైతులను కాపాడుకున్నాడని కానీ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు కనీసం ఎరువు బస్తాలు కూడా ఇవ్వకుండా కష్టాల పాలు చేస్తోందని మండిపడ్డారు తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో ఇప్పుడు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎలాంటిది నిధులు తీసుకురాలేదని భవిష్యత్తులో నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకుని బి.ఆర్.ఎస్ సత్తా చాటాలన్నారు ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుఖినే రాజేశ్వరరావు నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి క్లస్టర్ ఇంచార్జి మెరుగు రాంబాబు శంకేసి కమలాకర్ బూర చందు బొమ్మ గాని వెంకన్న గ్రామ సీనియర్ నాయకులు పింగిలి మోహన్ రెడ్డి సొల్లేటి కొమరారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు నీరటి మురళి గ్రామ మాజీ సర్పంచ్ ఇమ్మడి యుగేందర్ ఎంపీటీసీ రంపిస సోనీ రతన్ రవి నరసింహ స్వామి లింగన్న బొమ్మర బోయిన రాజ్ కుమార్ రాంబాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంద శ్రీనివాస్ కొలువురి భాస్కర్ ఈసంపల్లి సీమోన్ మంద నరేష్ కొలువురి మధుకర్ తో పాటు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరుపల్లిలో పనుల జాతర 2025 కార్యక్రమం



**ఖిలా వరంగల్, ఆగస్టు 22, (తరంగాలు):** గుంటూరు పల్లి గ్రామంలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనుల జాతర 2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గత సంవత్సరంలో గ్రామంలో ఈ పథకం కింద మంజూరైన పనులు వాటిలో పూర్తయిన పనులు మరియు పూర్తి కావాల్సిన పనులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రెండు పశువుల పాక (క్యాటిల్ షెడ్లు)మంజూరు అయ్యాయి. గుంటూరు పల్లి లో రైతు గోపాలపు వెంకటేశ్వర్లు, నల్లకుంటలో పసునూరి మోహన్ కు మంజూరయ్యాయి.ఈ పనులకు పంచాయతీ కార్యదర్శి సరిత, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ కొబ్బరికాయ కొట్టి పశువుల పాక నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పసునూరి నాగయ్య, నాయకులు పసునూరి భాస్కర్, గోపాలపు రాధాకృష్ణ, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిరికొండ మధుసూదనాచారి, పెద్ది



**నర్సంపేట ఆగస్టు 23 తరంగాలు:** నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపురం మండల కేంద్రంలో పెద్దమ్మ గడ్డ గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆడెపు రమ సదయ్య కూతురు ప్రవళిక కరుణాకర్ రెడ్డి వివాహ కార్యక్రమానికి శుక్రవారం మాజీ స్పీకర్ ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి మరియు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అశ్విత్ సాయి గౌడ్ జన్మదిన వేడుకలకు హాజరైన మండల యువ నాయకుడు



**చెన్నారావుపేట ఆగస్టు 22 (తరంగాలు)** చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గునిగంటి అనిల్ - శ్రీవాణి దంపతుల కుమారుడు మొదటి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అశ్విత్ సాయి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి చిన్నారి బాబును ఆశీర్వదించిన. మండల యువ నాయకుడు వట్టే. శ్రీనివాస్ రెడ్డి తరంగాల రిపోర్టర్ పోగుల. అశోక్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

## మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టిన ఉపాధి హామి ఉద్యోగులు.



**పాలేరు ఆర్సీ,22 అగస్టు (తరంగాలు)** కూసుమంచి మండలంలో ఉపాధి హామి పథకంలో భాగంగా ప్రధాన రహదారి పక్కనే వేసిన మొక్కలకు, కలెక్టర్ ఆదేశాల మేరకు. ఈ జీ ఎస్ ఉద్యోగులు ,సంరక్షణ చర్యలు చేపట్టారు. జీళ్ళచెరువు, గట్టుసింగారం, నాయకన్ గూడెం పంచాయతీల్లో ఇటీవలే వర్షాల సమయంలో 1500 మొక్కలు నాటగా, వాటికి సంరక్షణ కోసం ఉపాధి హామి పథకం నుంచి బ్రెషూడ్ పెన్సన్ చేశారు. ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ దరావత్ నరేష్ , ఇస్లావత్ హరి నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం





**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 22,(తరంగాలు):** మండల కేంద్రం లోని ఆర్ టి సి బస్టాండ్ ఆవరణలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది. అలాగే గ్రామపంచాయతీ మల్టీపర్పస్ సిబ్బంది బిక్షపతి కి,వాచర్ ఎల్లయ్యకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమన్,ఈసీ రమేష్,పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ బిల్ కలెక్టర్ వివేక్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామ సిబ్బంది,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# వికలాంగుల వృద్ధాప్య పింఛన్లు పెంచాలి

**ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ**



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 22,తరంగాలు:** శుక్రవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో విహెచ్పిఎస్ గ్రామ అధ్యక్షులు గోనె వెంకట్ రెడ్డి అధ్యక్షతన వికలాంగులు వృద్ధులు వితంతువుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి పార్టీ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వృద్ధులు వితంతువులు వికలాంగులకు పింఛన్ పెంచుతానని హామీ ఇచ్చి గద్దె ఎక్కిన తర్వాత ఆ హామీని మరిచారని వెంటనే వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు వెంటనే పెన్షన్ పెంచాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని కచ్చితంగా పెన్షన్లు పెంచే విధంగా పోరాటం చేస్తామని తెలుపటం జరిగినది ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి విహెచ్పిఎస్ గ్రామ కార్యదర్శి బోనగిరి యాకస్వామి కేసముద్రం టౌన్ ఎమ్మార్పీఎస్ నాయకులు జల్లంపల్లి శ్రీకాంత్ ఎటు రోజు సత్యనారాయణ చారి సాయిలు కత్తుల ఎల్లయ్య అల్లి బీరయ్య కత్తుల ఈరమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది.

## గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ కు ఎంపీ నిధుల నుండి పది లక్షలు మంజూరు



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 22,(తరంగాలు):** మండలం లోనిఓబులాపూర్ గ్రామంలో గౌడ సంఘం కమిటీ హాల్ కి యంపి నిధుల నుండి10లక్షల రూపాయల గ్రాంట్ నిధులను మంజూరు చేసిన సందర్భంగా గ్రామ గౌడ కులస్తులు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యకి కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి ని పుష్పగుచ్చం ఇచ్చి శాలువతో సన్మానించిన గౌడ సంఘం కులస్తులు. ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మాజీ సర్పంచ్ గార్లపాటి నీరజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీపీలు, మాజీ వార్డు మెంబర్లు,గౌడ సంఘం సభ్యులు ,యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి

**గణపురం లో ఇంటింటికి మొక్కల పంపిణీ**



**గణపురం ఆగస్టు 22 తరంగాలు :** మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీ నుండి పెంచిన మొక్కలను పంపించేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజేందర్ మాట్లాడుతూ నర్సరీలో పెంచిన పూల మొక్కలు. పండ్ల మొక్కలు ఇంటింటికి ఐదు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మొక్కలు ఇండ్లలో నాటుకొని కాపాడుకోవాలన్నారు.చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. చెట్లు పెంచడం వల్ల వర్షాలు సంమృద్ధిగా పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం ప్రారంభం



**గణపురం ఆగస్టు 22 తరంగాలు:** గణపురం లో ఘనంగా పనుల జాతర కార్యక్రమం ప్రారంభం కాగా ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎల్ భాస్కర్ ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉపాధి హామీ జాతరపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఇంటింటికి ఇంకుడు గుంత. మరుగుదొడ్డి. చెట్లు నాటాలన్నారు. రైతులకు బర్ల షెడ్డు. కోళ్ల షెడ్డు. నిర్మించుకోవాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఇంకుడు గుంతలకు ముగ్గులు పోశారు. అనంతరం ఉపాధి హామీ కూలి నారగాని లింగమూర్తి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. ఇంచార్జ్ ఏపీవో రాజు. కార్యదర్శి విజేందర్. హేమంత్. రాజు. టి ఏ లు సంపత్. శ్రావణ్ కుమార్. నవ్య. రాజశ్రీ. ఫీల్డ్అసిస్టెంట్ దూలం శ్రీదేవి. మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య. ఎంబికే బాబా. సి. ఎ. లు తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి...



**చెన్నారావుపేట ఆగస్టు 22 (తరంగాలు)** చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ పాపయ్యపేట గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర ప్రారంభోత్సవ భూమి పూజ కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతన పనులకు శంకుస్థాపన చేసి పూర్తయిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు . జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పంట సాగులో సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.రైతులు ప్రభుత్వ నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.అమీనాబాద్ గ్రామంలో 15 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే పాపయ్యపేట గ్రామంలో సుమారు 20 లక్షల పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్,ఏపిడి స్పెషల్ ఆఫీసర్,ఎంపిడిఓ, ఏపీఎం,అధికారులు,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, రామనంద్, మండల అధ్యక్షుడు,మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు,మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి గ్రామంలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం









**చెన్నారావుపేట ఆగస్టు 22 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రటరీ జిల్లా అధ్యక్షులు కృష్ణంరాజు ఆధ్వర్యంలో పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షులు వట్టే. తిరుపతి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గొర్ల షెడ్డుకు ముగ్గు పోసి నూతన పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన పనుల ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడల్లనీవు రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పంట సాగులో సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ అందించే పథకాలనుసద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు ఆయిల్ ఫామ్ పండ్ల తోటలు వంటి పంటలను సాగు చేయాలని అలాగే రైతులు బావుల దగ్గరికివెళ్లడానిక ి రోడ్లు ఇబ్బందికరంగా ఉంటేమరమతులు చేస్తారని చెప్పారు.గొర్రెలు గేదెల షెడ్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. సీనియర్ సిటిజన్లో కార్యక్రమంలో పోగుల యాకయ్యను పంచాయతీ సెక్రటరీ కృష్ణంరాజు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో టీ.ఏ.సురేందర్,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,గ్రామ కారోబార్ గర్నెపెల్లి రాజు,పరికి అశోక్ గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పింగళి రాజిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన





**కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 22,తరంగాలు** అనారోగ్యంతో మృతి చెందిన పింగళి రాజిరెడ్డి పార్థివ దేహానికి కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం నివాళులర్పించారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పింగళి రాజిరెడ్డి అనారోగ్యం తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మృతుడి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్బంగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మాట్లాడుతూ రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పింగళి రమేష్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిళ్ల సంపత్ రావు, జన్నపురెడ్డి దేవేందర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మేరుగు ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూర్ తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ నిర్వాకం..

**ఆర్మూర్,ఆగస్టు 22,తరంగాలు** ఉన్నత విద్య అభ్యసించడానికి కులం, ఆదాయం సర్టిఫికెట్ ల కోసం తహసిల్దార్ కార్యాలయాలకు వచ్చే విద్యార్థులకు రెవెన్యూ ఉద్యోగులు,సిబ్బంది గడువు మేరకు ఉచితంగా సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుంది. అలాంటిది ఈ సర్టిఫికెట్ల కోసం వచ్చే వారి వద్ద నుంచి తహసిల్దార్ కార్యాలయంలోని ఒక వ్యక్తి వేల రూపాయలు వసూలు చేస్తూ సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి కలిసి నేరుగా ఫిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆలూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఉప్పు రణధీర్ తన కుమార్తె ఉన్నత చదువుల కోసం కులం సర్టిఫికెట్ కు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నాడు.తహసిల్దార్ కార్యాలయం నుంచి కులం (క్యాస్ట్) సర్టిఫికెట్ రావడంలో జాప్యం జరిగింది.దీంతో మాజీ జెడ్పిటిసి సభ్యుడు రణధీర్ కార్యాలయంలో




విధులు నిర్వహించే వీఆర్ఏ రమేష్ ను సంప్రదించాడు.ఆయన కులం సర్టిఫికెట్ జారీ చేయడానికి అధికారికి రూ. 5 వేలు ఇస్తేనే పని జరుగుతుందని చెప్పారు. దీంతో చేసేదేమీ లేక మాజీ జెడ్పిటిసి సభ్యుడు రణధీర్ వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న రమేష్ కు రూ.5 వేలు ఇచ్చాడు.డబ్బులు ఇవ్వగానే కులం సర్టిఫికెట్ వచ్చింది.కులం సర్టిఫికెట్ ఇవ్వడానికి తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించే రమేష్ ఒక అధికారి తో మిలాఖత్ అయి రూ. 5 వేలు డబ్బులు తీసుకొని సర్టిఫికెట్ ఇచ్చాడని ఆలూరు తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి బాధితుడు రణధీర్ ఫిర్యాదు చేశారు.స్పందించిన జిల్లా కలెక్టర్ తహసిల్దార్ తోపాటు ఉద్యోగులకు ఈ విషయమై అడిగారు.కులం సర్టిఫికెట్ కోసం డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రణధీర్ కు చెప్పాడు.కులం, ఆదాయం సర్టిఫికెట్లను జారీ చేయడానికి డబ్బులు వసూలు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ విస్మయం వ్యక్తం చేశారని తెలిసింది.అన్ని అర్హతలు ఉన్న కులం సర్టిఫికెట్ జారీ చేయడానికి డబ్బులు తీసుకున్న వీఆర్ఏ రమేష్ పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బాధితుడైన మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఉప్పు రణధీర్ చెప్పారు.

# ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలి






**ఆగస్టు 22,తరంగాలు** ఈరోజు పుల్కల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి పనుల జాతర కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ పనుల జాతర కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి శ్రీ బాలరాజ్ ముదిమాణిక్ గ్రామంలో ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యక్తిగతంగా ప్రభుత్వం ఇస్తున్న పనులు బర్రెల షెడ్డు,గొర్రెల షెడ్డు, మరియు కోళ్ల షెడ్డు,కొత్త వ్యవసాయ బావుల తవ్వకం,పండ్ల తోటల పెంపకం,భూమి అభివృద్ధి పనులు, కంపోస్ట్ నిర్మాణం,అజోల పిట్ నిర్మాణం,ఫీష్పండు నిర్మాణం,సోక్ ఫిట్ నిర్మాణం,మొదలైన పనులు అర్హులందరూ చేసుకోవాలని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పనుల జాతర కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో బర్ల షెడ్డు నిర్మించుకొని ఉన్న ఇద్దరు లబ్ధిదారులకు ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ చేయడం జరిగింది, డి వెంకట్ రెడ్డి అనే రైతు బర్రెల షెడ్డు నిర్మించుకోవడానికి ముందుకు రాగా వారికి మంజూరి పత్రాలు అందజేసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. అనంతరం పుల్కల్ మండల పరిషత్ ఆవరణలో కొత్తగా నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి ఆనందమేరి, ఎంపిఓ వెంకటేశ్వర రెడ్డి, ఓ ఏ పంచాయతీ రాజ్ ఏ ఈ శేషుకుమార్, ఏపీవో సంతోష్,ఏపీఎం చంద్రశేఖర్,ఈసి మహేశ్వర్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ తాహిర్ ,త్రిలోక్,పంచాయతీ కార్యదర్శి మధు కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు**

**మిర్యాలగూడ,ఆగస్టు 22,తరంగాలు** పేద ప్రజలు నివసించే స్లామ్ ఏరియాలలో మౌలిక వసతులు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు డిమాండ్ చేశారు. సిపిఎం అధ్యయన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ పాత కమ్యూనిటీ హాల్ కాల్వ కట్ట వద్ద ఉన్న ఇండ్ల వద్దకు వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రకాష్




నగర్ లో అత్యధికమంది పేద ప్రజలు నివసిస్తున్నారని నిత్యం కూలి నాలి పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఆ ప్రాంతాలలో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని అకాల వర్షాల కారణంగా గుంతల్లో వర్షపు నీరు చేరి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీధి దీపాలు వెలగక అంధాకారంలో కాలం వెలదీస్తున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పన కోసం మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుంతలమయం గా ఉన్న రోడ్లులను వెంటనే పూడ్చాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేశిరాం నాయక్, నిరంజన్, కుంచం లింగయ్య, కంచర్ల ఊర్మిళ, వెంకటయ్య, సుకన్య, శిల్పా, లక్ష్మమ్మ, అంజయ్య, మేకల కాశమ్మా, రాజీలు, యాదమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# తగ్గినట్లే తగ్గి మళ్లీ షాకిస్తున్న బంగారం ధరలు.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..

**హైదరాబాద్,**

బంగారం ధరలు గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పడుతున్నాయి. తగ్గింపు సమయంలో స్వల్పంగా తగ్గుతూ పెరిగే సమయంలో అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో మహిళలు బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. తాజాగా ఆగస్ట్ 22వ తేదీన మళ్లీ దూసుకుపోయింది. గురువారంతో పోలిస్తే శుక్రవారం మాత్రం తులం బంగారంపై ఏకంగా 640 వరకు ఎగబాకింది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.75,530 ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.



ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,910 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,460 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.


బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.

కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,760 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,310 ఉంది.

ఇక వెండి ధర రూ.1,16,100 ఉంది. ఇక హైదరాబాద్, చెన్నై, కేరళ రాష్ట్రాల్లో మాత్రం రూ.1,26,100 ఉంది.

# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్



**ముంబై,**

దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. వరుసగా ఆరు రోజులుగా లాభాల్లో దూసుకుపోయిన సూచీలు ఒక్క శాతం వరకు నష్టపోయాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వు ఛైర్మన్ జెరోమ్ పోవెల్ జాక్సన్ సమావేశంపై మదుపరులు దృష్టి సారించడంతోపాటు అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటం కూడా సూచీల పతనానికి ప్రధాన కారణాలు.వారంతం ట్రేడింగ్‌లో బ్లూచిప్ సంస్థలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు భారీగా పతనం చెందడం మార్కెట్ల పతనానికి ఆజ్యంపోసింది. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 693.86 పాయింట్లు నష్టపోయి 81,306.85 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ సైతం 213.65 పాయింట్లు నష్టపోయి 25 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 24,870.10 వద్ద స్థిరపడింది.

# హైదరాబాద్‌లో ప్రీమియం ఎనర్జీ ప్లాంట్ ప్రారంభం

### రూ.642 కోట్లతో సోలార్ సెల్ లైన్ ఏర్పాటు చేసిన సంస్థ

**హైదరాబాద్,**

రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థ ప్రీమియర్ ఎనర్జీ..హైదరాబాద్‌లో రూ.642 కోట్ల పెట్టుబడితో నెలకొల్పిన 1.2 గిగావాట్ల సోలార్ సెల్ లైన్‌లో ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సోలార్ సెల్ లైన్‌లో ఎన్ టైప్ జీ12ఆర్(టెక్నాలజీ) ఉపయోగించి అధిక సామర్థ్యం కలిగిన పెద్ద ఫార్మాట్ 620 డబ్ల్యూ డీసీఆర్ టాప్‌కాన్ సోలార్ మాడ్యుల్స్‌ను ఉత్పత్తి చేయనున్నట్టు ప్రకటించింది.గతంలో వినియోగించిన మోనో పెర్క్ కంటే టాప్‌కాన్ మాడ్యుల్స్ అత్యంత బలమైనవని కంపెనీ వర్గాలు వెల్లడించారు. అధిక సామర్థ్యం కలిగిన మాడ్యుల్స్‌ను తయారు చేసే సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, దీంతో వీటికి డిమాండ్ కూడా అధికంగా ఉంటుందని ప్రీమియర్ ఎనర్జీస్ ఎండీ, సీఈవో చిరంజీవ్ సాలుజా తెలిపారు. భవిష్యత్తు అంతా ఇదే టెక్నాలజీ వినియోగించనున్నట్టు, 620 డబ్ల్యూ డీసీఆర్ మాడ్యుల్ మార్కెట్లోకి రానున్నాయన్నారు. దేశీయ రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ప్రీమియర్ ఎనర్జీ ప్రస్తుతం 7.1 గిగావాట్ల తయారీ సామర్థ్యం కలిగివున్నది. వీటిలో 2 గిగావాట్ల సోలార్ సెల్స్, 5.1 గిగావాట్ల సోలార్ మాడ్యుల్స్ ఉన్నాయి. భవిష్యత్తులో ఈ సామర్థ్యాన్ని 12.4 గిగావాట్లకు పెంచుకోనున్నట్లు ప్రకటించింది.




# సూపర్ ఫిట్‌గా కోహ్లీ, రోహిత్.. వరల్డ్ కప్‌లో ఆడడం ఖాయం..!

టీమిండియా స్టార్ ద్వయంగా పేరొందిన విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ మళ్లీ బ్లూ జెర్సీతో మైదానంలోకి దిగితే చూడాలనుకుంటున్నారు అభిమానులు. టీ20, టెస్టులు.. ఈ రెండు ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ వన్డేల్లో చెలరేగేందుకు సిద్ధమవుతున్నారు. అయినా సరే ఈ ఇద్దరికీ వచ్చే వన్డే వరల్డ్ కప్‌లో చోటు దక్కడంపై సందేహాలు వెలిబుచ్చుతున్నారు కొందరు. కుర్రాళ్లు దూసుకొస్తున్న నేపథ్యంలో మెగా టోర్నీలో 'రోకో'కు ఛాన్స్ కష్టమే అని మాజీలు సైతం అభిప్రాయ పడుతున్నారు.కానీ.. అనుభవజ్ఞులైన కోహ్లీ, హిట్‌మ్యాన్ వరల్డ్ కప్‌లో ఆడితే టీమిండియాకు తిరుగుండదని అంటున్నాడు రాస్ టేలర్ ). 'కోహ్లీ, రోహిత్‌లను చూడండి.. ఇప్పటికీ చాలా ఫిట్‌గా ఉన్నారు. వయసు పైబడుతున్నా తమ బ్యాట్ పవర్ చూపిస్తూ పరుగులు సాధిస్తూనే ఉన్నారు. ఇప్పటికే ఎన్నో రికార్డుల బద్ధలు కొట్టిన ఈ ఇద్దరు ఇంకా ఏం కోరుకుంటున్నారో వాళ్లకు మాత్రమే తెలుసు. ఇద్దరూ తండ్రులయ్యారు. క్రికెట్ కోసం కుటుంబం, పిల్లలకు చాలారోజులు దూరంగా ఉంటున్నారు. ఆటపట్ల వాళ్లకున్న చిత్తశుద్ధి ప్రపంచానికి తెలుసు. భారత క్రికెట్‌కు కూడా విరాట్, రోహిత్ చాల సేవ చేశారు. అందుకే ఈ దిగ్గజ ఆటగాళ్లు 2027 వన్డే వరల్డ్ కప్ స్క్వాడ్‌లో ఉండాలని కోరుకుంటున్నా' అని న్యూజిలాండ్ వెటరన్ వెల్లడించాడు.



**ఏడాది వరకూ ఫిట్‌గా ఉంటారా?**

నిరుడు పొట్టి వరల్డ్ కప్, ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో కీలకమైన రోహిత్, కోహ్లీలు సంయుక్తంగా వన్డే వరల్డ్ కప్ మాత్రం గెలవలేదు. 2011లో వన్డే వరల్డ్ కప్ గెలుపొందిన జట్టులో కోహ్లీ సభ్యుడు కాగా.. రోహిత్ మాత్రం మిస్ అయ్యాడు. రెండేళ్ల క్రితం అతడి సారథ్యంలో భారత్ ఫైనల్ చేరినా ట్రోఫీని అందుకోలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్ల విజృంభణతో ఆదిలో తడబడిన రోహిత్ సేన భారీ స్కోర్ చేసినా.. ట్రావిస్ హెడ్ మెరుపు సెంచరీతో ఆసీస్ ఆరోసారి విశ్వ విజేతగా నిలిచింది. సో.. 2027లో వన్డే ప్రపంచ కప్‌తో కెరీర్ ముగించే ఆలోచనతో ఉన్నారిద్దరూ. కానీ.. మరో ఏడాది వరకూ ఫిట్‌గా ఉంటారా? సెలెక్టర్లు వీళ్లకు చాన్స్ ఇస్తారా? అనేది తెలియాల్సి ఉంది.

# జట్టులో చోటు లేదు.. బెంచ్ మీద ఉండలేకనే వీడ్కోలు పలికాను..!

భారత మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ వీడ్కోలు పలికి నెలలు కావొస్తోంది. కీలకమైన ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలో అతడు ఉన్నపళంగా రిటైర్మెంట్ వార్తతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. టీమిండియా స్పిన్ యూనిట్‌కు పెద్దన్నలా వ్యవహరించే అశ్విన్.. అంత తొందరగా నిర్ణయం తీసుకోవడానికి దారితీసిన పరిస్థితులు అంతుచిక్కలేదు. ప్రస్తుతం ఫ్రాంచైజీ క్రికెట్ మాత్రమే ఆడుతున్న యశ్ తాజాగా తన వీడ్కోలుపై మౌనం వీడాడు.కొన్ని కారణాల వల్లనే తాను అర్ధాంతరంగా ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే తన అంతర్జాతీయ కెరీర్‌ను ముగించాల్సి వచ్చిందని యశ్ తెలిపాడు. యూట్యూబ్ సిరీస్ కుట్టి స్టోరీస్‌లో వీడ్కోలు పలకడానికి కారణం ఏంటీ? అని రాహుల్ ద్రవిడ్ అడిగిన ప్రశ్నకు ఈ వెటరన్ క్రికెటర్ ఆసక్తికర సమాధానం చెప్పాడు.నిరుడు 2024 డిసెంబర్‌లో హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు అశ్విన్. సిరీస్ మధ్యలోనే దిగ్గజ స్పిన్నర్ అలా వైదొలగడం పలు సందేహాలకు తావిచ్చింది. కొన్ని నెలలుగా మౌనంగా ఉన్న అతడు ఎట్టకేలకు ఓపెన్ అయ్యాడు. 'బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు ముగిసిన తర్వాత వీడ్కోలు బాంబ్ పేల్చాడు. సమయం రాగానే వీడ్కోలు పలకాలని అనుకున్నా. నేను జీవితంలో ఏ దశలో ఉన్నాను? అని ఆలోచించాను. నాకు వయసైపోతుందని గ్రహించాను. స్క్వాడ్‌తో పాటు విదేశీ పర్యటనలకు వెళ్లడం వరకూ బాగానే ఉంటుంది. కానీ, పదకొండు మందిలో లేకుండా ఎక్కువ రోజులు బెంచ్‌మీద కూర్చోవడం ఎంతో బాధిస్తుంది. నాకూ అదే పరిస్థితి ఎదురైంది. సో.. ఇక నా కెరీర్ ముగించేందుకు సమయం వచ్చిందని అర్ధమైంది. అందుకే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలోనే ప్రకటన చేశాను' అని అశ్విన్ పేర్కొన్నాడు.అంతేకాదు కుటుంబంతో గడపాలనే ఆలోచన కూడా వీడ్కోలు నిర్ణయానికి ఒక కారణమని ఈ స్పిన్ దిగ్గజం అన్నాడు. 'దేశానికి ఆడకూడదనే ఆలోచన ఎప్పుడూ నాకు రాలేదు. కానీ, అదే సమయంలో కుటుంబానికి సమయం కేటాయించడం, పిల్లలతో గడపడం చాలా ముఖ్యమని భావించాను. నా ఇద్దరు కూతుళ్లు పెద్దవాళ్లు అవుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఇంకా కెరీర్‌ను పొడిగించడం కంటే వీడ్కోలు చెప్పడమే మంచిదని అనిపించింది. మరో విషయం నాకు 34-35 ఏళ్ల వచ్చాక రిటైరవ్వాలని కెరీర్ ఆరంభంలోనే అనుకున్నా. కానీ, కాస్త ఆలస్యం అయింది. దేశానికి ప్రాతినిధ్యం వహించడం నిజంగా నాకు దక్కిన గొప్ప గౌరవం' అని అశ్విన్ వెల్లడించాడు. 106 టెస్టులు ఆడిన ఈ తమిళ తంబీ 537 వికెట్లు తీశాడు. ఎనిమిదిసార్లు పది వికెట్లు, 37సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడీ స్పిన్ లెజెండ్.



# స్పోర్ట్స్

# సెప్టెంబర్ 30వ తేదీన ఇండియా ఫస్ట్ మ్యాచ్..

### మహిళల వన్డే వరల్డ్‌కప్ కొత్త షెడ్యూల్ రిలీజ్



**ముంబై:**

మహిళల వన్డే వరల్డ్‌కప్ కు చెందిన కొత్త షెడ్యూల్‌ను ఇవాళ అంతర్జాతీయ క్రికెట్ మండలి రిలీజ్ చేసింది. బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం అందుబాటులో లేని కారణంగా.. అక్కడ జరిగే మ్యాచ్‌లను నవీ ముంబై స్టేడియానికి మార్చేశారు. దీంతో జరిగిన షెడ్యూల్ మార్పును ఇవాళ ప్రకటించారు. సెప్టెంబర్‌లో ప్రారంభం అయ్యే వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను ఇండియా, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. నవీ ముంబైలో ఉన్న డీవై పాటిల్ స్టేడియంలో మొత్తం అయిదు మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంట్లో మూడు లీగ్ మ్యాచ్‌లు, ఓ సెమీ ఫైనల్ , ఆ తర్వాత నవంబర్ 2వ తేదీన ఫైనల్ మ్యాచ్ కూడా జరగనున్నది.సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు జరిగే టోర్నీ తేదీల్లో మార్పు లేదు. కానీ వేదికలు, మ్యాచ్‌ల తేదీలను మాత్రం మార్చేశారు. గౌహతిలోని ఏసీఏ స్టేడియం, ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం, విశాఖపట్టణంలోని వీడీసీఏ స్టేడియం, కొలంబలోని ప్రేమదాస స్టేడియంలో మహిళల వరల్డ్‌కప్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. మహిళల క్రికెట్‌కు నవీ ముంబై వేదిక ఆదర్శవంతంగా ఉంటుందని ఐసీసీ ఛైర్మెన్ జేషా తెలిపారు.వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను నవంబర్ రెండో తేదీన కొలంబో లేదా నవీ ముంబైలో నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. తొలి సెమీస్‌ను గౌహతి లేదా కొలంబో, రెండో సెమీస్‌ను నవీ ముంబైలో నిర్వహించనున్నారు. ఫస్ట్ సెమీస్ అక్టోబర్ 29, రెండో సెమీస్‌ను అక్టోబర్ 30న నిర్వహించనున్నారు.



# ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్న నిహారిక..

## ఫోటోలు అదుర్స్

మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన ఏకైక హీరోయిన్ నిహారిక నాగబాబు కూతురు నిహారిక కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ చేసింది. ఈ షార్ట్ ఫిలిమ్స్ ద్వారా నిహారికాకు మంచి క్రేజ్ వచ్చింది. నిహారిక చేసిన షార్ట్ ఫిలిమ్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి .షార్ట్ ఫిలిమ్స్ ద్వారా వచ్చిన క్రేజ్ తోనే నిహారిక మెల్లగా హీరోయిన్ గా అడుగులేసింది. నాగశౌర్య హీరోగా ఒక మనసు అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ సినిమాలో నిహారిక నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి.ఆతర్వాత వరుసగా హీరోయిన్ గా సినిమాలు చేసింది ఈ అమ్మడు. కానీ అనుకున్నంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఆతర్వాత నిర్మాణ రంగం వైపు అడుగులేసింది. ప్రొడ్యూసర్ గా మారి సినిమాలు చేసింది నిహారిక.ఇదిలా ఉంటే నిహారిక చైతన్య జొన్నలగడ్డను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.వీరిది పెద్దలు కుదిర్చిన పెళ్లి.. కానీ ఈ పెళ్లి ఎక్కువ కాలం నిలవలేదు. ఈ ఇద్దరూ 2023లో విడిపోతున్నట్టు అనౌన్స్ చేశారు. అయితే విడాకుల తర్వాత నిహారిక కెరీర్ పై ఫోకస్ పెట్టింది. సినిమాలను నిర్మిస్తూ తన పని తాను చేసుకుంటూ దూసుకుపోతుంది. అయితే నిహారిక రెండో పెళ్లి గురించి ఎప్పటి నుంచో రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి.కాగా నిహారిక ఇటీవలే కమిటీ కుర్రాళ్ళు అనే సినిమాను నిర్మించి డీసెంట్ హిట్ అందుకుంది. ఇప్పుడు సంతోష్ శోభన్ తో ఓ సినిమా చేస్తుంది. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తుంది ఈ అమ్మడు. తాజాగా నిహారిక వదిలిన ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.

# బికినీలో.. అర్జున్ రెడ్డి పాప అరాచకం

అర్జున్ రెడ్డి' సినిమాలో హీరోయిన్‌గా పరిచయమైన శాలినీ పాండే ఒక్క సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో కూడా కొన్ని సినిమాలు చేసి తనకంటూ ప్రత్యేక క్రేజ్ సంపాదించుకుంది.ఆపై తెలుగులో118 వంటి ఒకటి రెండు చిత్రాల్లో మాత్రమే నటించిన ఈ ముద్దుగుమ్మ అటుపై తమిళంలోనూ రెండు మూడు సినిమాలు చేసి చివరకు బాలీవుడ్‌లో సెటిల్ అయింది. అక్కడ అడపా దడపా సినిమాలు , వెబ్ సిరీస్‌లు చేస్తూ బిజీగా ఉంటోంది.క సోషల్ మీడియాలో అయితే శాలినీ ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటుంది. తన ఫ్యాన్స్ కోసం అప్పుడప్పుడు స్టైలిష్, గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ మైమరపిస్తుంది. తాజాగా ఆమె షేర్ చేసిన బీచ్ లుక్ ఫోటోలు మాత్రం నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. తాజాగా ఇటలీ విహారానికి వెళ్లిన ఆ అమ్మడు అక్కడ రిసార్ట్స్, బీచ్‌లలో సేద తీరుతూ సమయం వెళ్లదీస్తుంది.ఈ క్రమంలోనే పచ్చని బికినీ ధరించి, సముద్ర తీరాన సూర్యకాంతిని ఆస్వాదిస్తూ, దిగిన ఫొటోలు కుర్రకారుకి మంచి కిక్ ఇచ్చాయి. దీంతో ఈ ఫోటోలు చూసిన అభిమానులు "వావ్, సమ్మర్ వైబ్స్ సూపర్‌గా చూపించావు" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. గ్లామర్ ఫోటోలు, యాక్టింగ్ స్కిల్స్ రెండింటితోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న శాలినీ పాండే, హిందీలో రెండు క్రేజీ ప్రాజెక్ట్స్‌లో కనిపించబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి.





# సమంత కొత్త అవతారం.. దర్శకురాలిగా సత్తా చాటనుందా?

టాలీవుడ్, కోలీవుడ్ పరిశ్రమల్లో స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటిన సమంత ఇప్పుడు మరో కొత్త ప్రయాణానికి సిద్ధమవుతుందని టాక్. ఇప్పటికే నటిగా తన టాలెంట్ నిరూపించుకున్న సమంత, తాజాగా దర్శకురాలిగా మారే ఆలోచనలో ఉన్నారు అనే వార్తలు సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తున్నాయి. సమంత ప్రస్తుతం ఓ క్యూట్ లవ్ స్టోరీ స్క్రిప్ట్‌ను సిద్ధం చేసిందని, కథకు తానే డైరెక్షన్ వహించాలనుకుంటోందని సమాచారం. ఇప్పటికే కొన్ని యంగ్ అప్‌కమింగ్ ఆర్టిస్టులతో డిస్కషన్స్ జరిపిందని టాలీవుడ్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను కూడా తన సొంత బ్యానర్‌లోనే నిర్మించే ఆలోచనలో ఉన్నట్టు టాక్ ఇప్పటికే సమంత 'శుభం' అనే హర్రర్–కామెడీ సినిమాతో ప్రొడ్యూసర్‌గా అడుగుపెట్టి, తన కెరీర్‌లో ఓ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఇప్పుడు డైరెక్షన్ వైపు అడుగులేస్తోంది అంటే, నటనతో పాటు ఫిల్మ్‌మేకింగ్‌పై ఉన్న ఆమె ప్యాషన్ స్పష్టంగా తెలుస్తోంది. 'ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్', 'హనీ బన్నీ' వంటి ఇంటర్నేషనల్ ప్రాజెక్టుల్లో సమంత నటనతో ఆకట్టుకుంది. యాక్షన్ రోల్స్‌లో తన స్థాయిని పెంచుకున్న సమంత, ఇప్పుడు దర్శకురాలిగా ఎలాంటి నూతన కోణాన్ని చూపిస్తుందో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ వార్తలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. కానీ సమంత నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే ఆమె అభిమానులు మాత్రం ఈ వార్తలపై ఉత్సాహంగా స్పందిస్తున్నారు. డైరెక్టర్ సమంత ఏ విధంగా తన టాలెంట్‌ను చూపుతుందో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నటిగా, నిర్మాతగా, ఇప్పుడు దర్శకురాలిగా కూడా సమంత తన టాలెంట్‌ను పరీక్షించుకునేందుకు సిద్ధమవుతోందంటే ఆమె కెరీర్ మరో కీలక మలుపు తిరగబోతోందన్నమాట . మరి ఇది గాసిపో, నిజమా అనే దానిపై త్వరలోనే క్లారిటీ రానుంది. మరోవైపు సమంతా రక్త్ బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రాజ్ అండ్ డికె పర్యవేక్షణలో ఇది రూపొందుతుండగా , ఏవో ఆర్థిక కారణాల వల్ల ఆగిపోయిందనే ప్రచారం జరిగింది కానీ అలాంటిదేమి లేదని ఇటీవలే ప్రొడ్యూసర్లు క్లారిటీ ఇచ్చారు. అయితే షూట్ తిరిగి మొదలయ్యింది లేనిది అనే దానిపై క్లారిటీ లేదు. మరో వైపు మా ఇంటి బంగారం అనే సినిమాని సామ్ గతంలోనే ప్రకటించింది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించే ఛాన్స్ ఉంది.



# యంగ్ హీరోలను వదిలేసి.. సీనియర్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్న కుర్ర భామ..

కుర్ర హీరోలతో పోటీపడుతూ సీనియర్ హీరోలు వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఏడాదికి ఒకటి, రెండు సినిమాలు చేస్తూ ప్రేక్షకులను విశేషంగా మెప్పిస్తున్నారు సీనియర్ హీరోలు.. చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, బాలకృష్ణలాంటి సీనియర్స్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీ బిజీగా మారిపోయారు. అయితే సీనియర్ హీరోల సరసన నటించడానికి హీరోయిన్స్ దొరకడం ఒకింత కష్టమే.. యంగ్ బ్యూటీ సీనియర్ హీరోల పక్కన నటించడానికి ఆలోచిస్తారు.. కానీ ఈ ముద్దుగుమ్మ మాత్రం వరుసగా సీనియర్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకుంటుంది. ఇప్పటికే మెగాస్టార్, నాగార్జునలాంటి హీరోలతో చేసింది ఇప్పుడు మరో సీనియర్ హీరో సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఆ యంగ్ బ్యూటీ ఎవరో తెలుసా.?కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అమిగోస్ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ముద్దుగుమ్మ ఆషిక రంగనాథ్. మంచి అంచనాల నడుమ విడుదలైన అమిగోస్ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత కింగ్ నాగార్జున హీరోగా నటించిన నా సామిరంగా సినిమాలో నటించింది. ఈ సినిమా కాస్త పర్లేదు అనిపించుకుంది. ఆతర్వాత ఇప్పుడు ఈ ముద్దగుమ్మ ఏకంగా మెగాస్టార్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది.విశ్వంభర షూటింగ్ జెట్ స్పీడ్ తో జరుగుతుంది. ఈ సినిమా షూటింగ్ లో ఉండగానే ఇప్పుడు మరో బంపర్ ఆఫర్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. మాస్ మహారాజ రవితేజ నటిస్తున్న సినిమాలో ఆషిక రంగనాథ్ ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. రవితేజ ప్రస్తుతం మాస్ జాతర సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత తిరుమల కిషోర్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్ గా ఆషిక రంగనాథ్ ను ఎంపిక చేశారని తెలుస్తుంది. అంతే కాదు ఈ సినిమాకు అనార్కలి అనే టైటిల్ ను కూడా పరిశీలిస్తున్నారు

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**